RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
అక్టోబర్ : 24 మంగళవారం సంపుటి : 27 సంచిక : 234



2లో

# నంది విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులు

### తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న

## ఎమ్మెల్యే అన్నా దంపతులు

### - స్వామి వారికి తలనీలాలు సమర్పించిన ఎమ్మెల్యే అన్నా



అగ్ని న్యూస్, గిద్దలూరు :కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో గిద్దలూరు శాసన సభ్యులు అన్నా రాంబాబు, ధర్మపత్ని దుర్గకుమారిలు పాల్గొన్నారు. ముందుగా వేదపండితుల ఆశీర్వాదంతో శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజు శ్రీ వరాహ స్వామివారి ఆలయం వద్ద గల స్వామి పుష్కరిణిలో జరిగే శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారికి, శ్రీ చక్రత్తాళ్వార్‌కు స్నపన తిరుమంజనం,చక్రస్నానం కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నా దంపతులు పాల్గొన్నారు.

### దసరా మండపంలో భక్తులకు దర్శనమిచ్చిన

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి



2లో

# టీడీపీ నాయకులకు పోలీసు నోటీసులు

### - గృహ నిర్బంధంలో నాయకులు



అగ్ని న్యూస్,మార్కాపురం: టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉంది. పార్టీ ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం 7గం నుండి 7-05నిమి వరకు జగనాసుర సంహారం అనే కార్యక్రమం నిర్వహించేందుకు సిద్దమయ్యారు.సైకోపోవాలి అను పాంప్లెట్లన్నీ, విజయ దశమి పర్వదినాన దహనం చేసి చంద్రబాబు అక్రమ అరెస్ట్ పై నిరసన తెలపాలని నాయకులు నిర్ణయించారు. దీనితో కార్యక్రమం జరపకుండా నిలువరించేందుకు ప్రభుత్వం దృష్టి పెట్టింది. దీనితో పోలీసులు టీడీపీ నాయకులను ముందస్తు హౌస్ అరెస్టులు చేయడం, నోటీసులు జారీచేసింది.దీనిపై టీడీపీ నాయకులు మండిపడుతున్నారు. 2లో

## పలకల గనుల్లో ప్రమాదం - కూలీ మృతి



అగ్ని న్యూస్, మార్కాపురం: మండలంలోని రాయవరం గ్రామం వద్ద గల పలకల క్వారీలో ప్రమాదం చోటు చేసుకుంది.

2లో

## నంది విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులు

అగ్ని న్యూస్,బేస్తవారపేట: బేస్తవారిపేట మండలం పిట్టకాయగుళ్లగ్రామంలో నంది విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. నంది విగ్రహం పొట్టలోవజ్రాలు ఉన్నాయని వదంతులు వస్తున్న క్రమంలో, దుండగులు శివాలయంలో తవ్వకాలు జరిపి నంది విగ్రహాన్ని ధ్వంసం చేసినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై గ్రామస్థులు, పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.వజ్రాల కోసం నంది విగ్రహం ధ్వంసం చేశారా లేక మరే ఇతర కారణాల వల్ల ధ్వంసం చేశారా అనేది విచారణ లో కానీ తెలియదు. దుండగులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

### దసరా మండపంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి

అగ్ని న్యూస్,మార్కాపురం: విజయ దశమి సందర్భంగా మార్కాపురం ఇలవేల్పు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారు దసరా మండపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న జమ్మి చెట్టు కు శమీ పూజ నిర్వహించారు.అనంతరం మండలంలోని స్వామి వారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యులు శాస్త్రోక్తంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి గొలమారు శ్రీనివాసరెడ్డి కార్యక్రమం పర్యవేక్షించారు. మద్దెల శ్రీనివాసరావు ఉభయదారులు గా వ్యవహరించారు. ఆలయదర్మకర్త లు బొడుచర్ల సుజాత అర్జున్ రావు, తిరుపతయ్య, కురాటి మహాలక్ష్మి,భక్తులుపెద్దసంఖ్యలో పాల్గొన్నారు.


## టీడీపీ నాయకులకు పోలీసు నోటీసులు

వైసీపీ అధిష్టానం పిరికిపంద చర్యలకు ఇది ఉదాహరణ అని వ్యాఖ్యానించారు.రాబోవు ఎన్నికలలో ప్రస్తుతం సైకిల్ స్పీడ్లో ఉన్న విషయం గమనించిన ఫ్యాన్ పార్టీ నాయకులు వాళ్ళ ఫ్యాన్ ను సైకిల్ కి కట్టిలాగి విసిరి ప్రజలు బంగాళాఖాతంలో పడేస్తారని ఒకింత భయానికి లోనై పోలీసులను అడ్డం పెట్టుకొని ఇలాంటి చర్యలకు దిగడం మంచి పద్ధతి కాదని, మరో నాలుగు ఐదు నెలల్లో సైకో రెడ్డి పాలన నుంచి ఆంధ్ర ప్రజలు విముక్తి పొంది, చల్లని చంద్రన్న పాలన వస్తుందని ప్రకాశం జిల్లా టీడీపీ ప్రధానకార్యదర్శి తాళ్ళపల్లి సత్యనారాయణ జోస్యం చెప్పారు.

## పలకల గనుల్లో ప్రమాదం - కూలీ మృతి



క్వారీలో పని చేస్తున్న కార్మికులపై బండరాయి పడడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.ఈ ప్రమాదంలో మల్లిఖార్జున అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి.ఘటనా స్థలానికి చేరుకొన్న పోలీసులు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




## ఎమ్మెస్ రాజు సైకిల్ యాత్ర జయప్రదం చేయండి

### టిడిపి నేత శ్యాం




అగ్ని న్యూస్,మార్కాపురం:రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు అనంతపురం నుండి అమరావతి వరకు చేపట్టిన ప్రజాస్వామ్య పరిరక్షణ సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్యాం కోరారు.సోమవారం సాయంత్రం ఆయన ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు ఈనెల 26వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు సైకిల్ యాత్ర పొదిలి పట్నం చేరుచున్నందున సంఘీభావంగా మార్కాపురం నియోజకవర్గం, ఎర్రగొండపాలెం నియోజకవర్గంలోని ఎస్సీ సోదరులు ఈ కార్యక్రమానికి పాల్గొన వలసిందిగా ఆయన కోరారు. మొదటగా మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తో చర్చించి న అనంతరం విలేకరులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగాల అబ్రహం, మార్కాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు భూ దాల జాన్ డేవిడ్, మార్కాపురం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మౌలాలి, ఎస్సీ నాయకులు పాల్గొన్నారు.

## పోలీసు ఇంటికే కన్నం వేసిన ఘనుడు




అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం పట్టణంలోని ఎన్ ఎస్ నగర్ లో హెడ్ కానిస్టేబుల్ ఇంటికి కన్నం వేశారు దొంగలు. తాళాలు పగులగొట్టి, బీరువాలో ఉన్న 4 లక్షల రూపాయల నగదు, సుమారు రెండు లక్షల విలువైన బంగారు,వెండి వస్తువులు దొంగిలించారు. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేరు,కాగా ఒంగోలు లో విధులు ముగించుకుని మార్క్ లోని ఇంటికి వచ్చే సరికి,తాళం పగులకొట్టి ఉండడం గమనించాడు.ఇదే సమయంలో ఇంట్లో ఉన్న దొంగలు ఆ సొమ్ము తో పరారయ్యాడు అని పోలీసులు తెలిపారు.

## వారాహి దేవి అలంకరణలో వాసవి మాత




అగ్ని న్యూస్, గిద్దలూరు:గిద్దలూరు పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకప రమేశ్వరి దేవస్థానంలో శరన్నవరాత్రుల సందర్భంగా తొమ్మిదవ రోజు సోమవారం అమ్మవారు వారాహి దేవి అలంకారంలో దర్శనం ఇచ్చారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్దసంఖ్యలో బారులు తీరారు. ఆలయ నిర్వాహకులు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు చర్యలు తీసుకున్నారు.

## యర్రగొండపాలెంలో జగనాసుర దహనం



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబుకు మద్దతుగా యర్రగొండపాలెం పట్టణంలోని టిడిపి కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సైకో పోవాలి అంటూ పేపర్లను తగులపెట్టారు.దసరా సందర్భంగా టిడిపి కేంద్ర కార్యాలయం పిలుపు మేరకు జగనాసురుడిని వదలాలని టిడిపి నాయకులు ప్రార్థించారు. సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు.కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కామేపల్లి వెంకటేశ్వర్లు, తోట మహేష్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ నుండి టిడిపిలో చేరిన 60 యాదవ కుటుంబాలు







అగ్ని న్యూస్, త్రిపురాంతకం: త్రిపురాంతకం మండలం సోమేపల్లి గ్రామంలో త్రిపురాంతకం మండల టిడిపి అధ్యక్షులు మేకల వలరాజు ఆధ్వర్యంలో చంద్రబాబు అరెస్టుకు నిరసనగా 60 యాదవ కుటుంబాలు టిడిపిలో చేరాయి. ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు నూకసాని బాలాజీ,టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.ఏ తప్పు చేయని చంద్రబాబు నాయుడును ఆధారాలు లేకుండా అక్రమంగా అరెస్టు చేసిన నేపథ్యంలో, తాము వైసీపీ నుండి టిడిపిలో చేరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపినాయకులు గుమ్మ గంగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కందుల నేతృత్వంలో జగనాసుర దహనం



అగ్ని న్యూస్, మార్కాపురం: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు సోమవారం జగనాసుర దహనం కార్యక్రమం నిర్వహించారు. మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి నేతృత్వంలో పట్టణంలోని ఆయన స్వగృహం ఎదుట సైకో పోవాలి అని రాసిన పత్రాలను మంటల్లో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున, తర్లుపాడు మండల అధ్యక్షుడు ఉడుముల చిన్నపరెడ్డి, నాయకులు గోపి, మార్కాపురం నాయకులు రాంబాబు,పోలయ్య, పిన్నిక మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## చంద్రమౌళీశ్వర ఆలయంలో విశేషంగా నవరాత్రులు



అగ్ని న్యూస్, మార్కాపురం:దసరా నవరాత్రి ఉత్సవాలు పట్టణంలోని నెహ్రూ బజార్ లో ఉన్న శ్రీ షిర్డీ సాయిబాబా దేవస్థానం ప్రాంగణం లోని శ్రీ చంద్రమౌళీశ్వర ఆలయంలో విశేషంగా నిర్వహించారు. ప్రతి రోజు ప్రత్యేక పూజలతో, అభిషేకాలతో కార్యక్రమం నిర్వహించారు.అర్చకులు రవికుమార్ శర్మ నేతృత్వంలో పూజాది కార్యక్రమాలు నిర్వహించారు.ఐసిడిఎస్ అధికారి యార్లగడ్డ ధనలక్ష్మి పర్యవేక్షణలో పలువురు భక్తులు కార్యక్రమాలలో పాల్గొన్నారు. గోపాలుని హరిహరరావు తదితరులు ఉత్సవాలను పర్యవేక్షించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



# మార్కాపురం పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం

మార్కాపురం పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం అమ్మవారి శాల లో సోమవారం దసరా నవ రాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు.అర్చకులు జొన్నాబట్ల రాము శర్మ నేతృత్వంలో పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, కార్యదర్శి సూరె సుబ్బారావు, కోశాధికారి రామడుగు రమేష్ తదితరులు కార్యక్రమాలు పర్యవేక్షించారు. శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం మాజీ చైర్మన్ యక్కలి కాశీ విశ్వనాథం కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.









మార్కాపురం పట్టణ ఆర్యవైశ్యులకు, అగ్ని పాఠకులకు విజయ దశమి శుభాకాంక్షలు...






## మార్కాపురం పట్టణ ప్రజానీకానికి,అగ్ని పాఠకులకు


# విజయ దశమి శుభాకాంక్షలు

గమనిక : 25.10.2023
బుధవారం రాత్రి
శ్రీ మహిషాసుర మర్దినీ దేవి
అలంకారంతో పులివాహనంపై
**అమ్మవారి గ్రామోత్సవం**
నిర్వహించబడును


దేవి శరన్నవరాత్రులలో కామధేనువు కల్పవల్లి అయిన
**శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారిని**
**దర్శించి ... తరించండి**


శ్రీ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ శ్రేష్ఠి
అధ్యక్షులు


శ్రీ సూరె వెంకట సుబ్బారావు శ్రేష్ఠి
కార్యదర్శి


శ్రీ రామడుగు వెంకటరమేష్ శ్రేష్ఠి
కోశాధికారి


### ఉపాధ్యక్షులు


శ్రీ చాటకొండ నాగరాజు శ్రేష్ఠి
శ్రీ పెరుమాళ్ళ కోటేశ్వరరావు శ్రేష్ఠి
శ్రీ సకలా నరసింహులు శ్రేష్ఠి
శ్రీ నారాయణం రమేష్ శ్రేష్ఠి
శ్రీ గొనుగుంట్ల త్రివిక్రమరావు శ్రేష్ఠి
శ్రీ కందేపు రంగయ్య శ్రేష్ఠి
శ్రీ బుశ్శెట్టి నారాయణ శ్రేష్ఠి
శ్రీ తడికమళ్ళ సుబ్బారావు శ్రేష్ఠి
శ్రీ పానుగంటి రామసతీష్ శ్రేష్ఠి


శ్రీ గెల్లి ప్రసాద్ శ్రేష్ఠి
శ్రీ బుశ్శెట్టి కిషోర్ శ్రేష్ఠి
శ్రీ మోదాల ప్రసాద్ శ్రేష్ఠి

### సహాయ కార్యదర్శులు


శ్రీ బొగ్గరపు వెంకట సుబ్బారావు శ్రేష్ఠి
శ్రీ రామడుగు వెంకట సుబ్బారావు శ్రేష్ఠి
శ్రీ మద్దుల రాఘవేంద్రగుప్త శ్రేష్ఠి
శ్రీ కొప్పరపు రాఘవేంద్ర కుమార్ శ్రేష్ఠి
శ్రీ పైడిమర్రి మురళి శ్రేష్ఠి


శ్రీ బైసాని కిషోర్ బాబు శ్రేష్ఠి
శ్రీ గొంట్లా శ్రీధర్ శ్రేష్ఠి
శ్రీ పెరుమాళ్ళ నరసింహారావు శ్రేష్ఠి
శ్రీ బైసాని కోటేశ్వరరావు శ్రేష్ఠి
శ్రీ పాదర్తి ఆంజనేయులు శ్రేష్ఠి
శ్రీ కామిశెట్టి సురేష్ శ్రేష్ఠి

### సభ్యులు

శ్రీ భూమా శ్రీకాంత్ శ్రేష్ఠి
శ్రీ చలువాది మురళీకృష్ణ శ్రేష్ఠి
శ్రీ సూరె కేశవరావు


శ్రీ అయితా వెంకటేశ్వర్లు శ్రేష్ఠి
శ్రీ కనమర్లపూడి మస్తాన్‌రావు శ్రేష్ఠి
శ్రీ కొనగండ్ల వెంకట సుబ్బయ్య శ్రేష్ఠి S/o. సుబ్బయ్య
శ్రీ యెలుగూరి పాపారావు శ్రేష్ఠి
శ్రీ యేల్చూరి కృష్ణకిషోర్ శ్రేష్ఠి
శ్రీ పోతుగంటి శ్రీధర్‌కుమార్ శ్రేష్ఠి
శ్రీ పాదర్తి రమేష్ శ్రేష్ఠి
శ్రీ మొగిలి సుబ్రహ్మణ్యం శ్రేష్ఠి
శ్రీ యిమ్మడిశెట్టి లక్ష్మీసుబ్బారావు శ్రేష్ఠి
శ్రీ కొప్పరపు వెంకట సత్యనారాయణ శ్రేష్ఠి


శ్రీ బచ్చు వెంకటేశ్వర్లు శ్రేష్ఠి
శ్రీ పరిమి వెంకటేష్ శ్రేష్ఠి
శ్రీ గోళ్ళ వెంకట రమణబాబు శ్రేష్ఠి
శ్రీ టంగుటూరి చిన్న సుబ్రహ్మణ్యం శ్రేష్ఠి
శ్రీ చిర్లంచెర్ల సతీష్ శ్రేష్ఠి
శ్రీ మొగిలి శ్రీనివాసరావు శ్రేష్ఠి
శ్రీ చక్కా వెంకటేశ్వర్లు శ్రేష్ఠి
శ్రీ లింగం పూర్ణచంద్రరావు శ్రేష్ఠి

**శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం, పాలకవర్గం - మార్కాపురం**

మరియు కోఆప్షన్ సభ్యులు

**అమ్మవారికి కాయకర్పూరం సమర్పించి.... పూజించండి**

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)